జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 23 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 6

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిజాంబాద్ ఎంపీ అరవింద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చ



**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లో ఆదివారం వారి నివాసం లో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాలు జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనుల ప్రతిపాదనల పై చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్.... జగిత్యాల పట్టణం జిల్లాగా మారిన తర్వాత జిల్లా హెడ్ క్వార్టర్ వేగవంతంగా అభివృద్ధి చెందుతూ అన్ని వైపులా విస్తరించింది. ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ ద్వారా 5 చెరువులు ముప్పల చెరువు, కండ్లపల్లి చెరువు, మోతె చెరువు,

మిగతా 6 లో...



# వినూత్న ఆలోచనతో... దివ్యాంగుల జీవితాల్లో వెలుగు

2 లో..

- నూతనత్వం తో దివ్యాంగులకు ఉద్యోగాల కల్పన...
- రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్స్ లకు ఉపాధి కల్పించేందుకు దేశంలోనే ప్రప్రథమ పెట్రోల్ బంక్ ఏర్పాటు...
- వినియోగదారుల నుంచి అపూర్వ స్పందన...
- తోడ్పాటు అందించాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...

◆ సిరిసిల్ల, ప్రజాజ్యోతి

దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్స్, లకు ఉపాధి కల్పించే మంచి కార్యక్రామానికి శ్రీకారం చుట్టింది రాజన్న సిరిసిల్ల జిల్లా అధికార యంత్రాంగం 24 గంటలు నిరంతరాయంగా నాణ్యమైన సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నది. తక్కువ వ్యవధిలోనే వినియోగదారుల మెప్పు పొందుతూ దిగ్విజయంగా కొనసాగుతుంది.





# యువతకు... ఉపాధి రూప కల్పనకు కృషి

## మార్పు కోసమే రాజకీయాల్లోకి
## మానకొండూర్ ఆత్మీయ సమ్మేళనం లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి )**

తెలంగాణ నిరుద్యోగ యువత కు ఉద్యోగ రూపాకల్పనతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని,కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. అంతకుముందు మానకొండూర్ మినీ ట్యాంక్ బండ్ నుండి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వము నిరుద్యోగ భృతి అందజేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొట్టి నా జాబ్ క్యాలెండర్ అమలుకు కృషిచేస్తానని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలను నియమించిందని గుర్తుచేశారు.ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు

మిగతా 2 లో...

# నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించండి

- ఆర్ఓబి నిర్మాణాల పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి
- జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ ఓఎల్ఎస్ సర్వే చేసి కేంద్రానికి నివేదించండి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎంపీ అర్వింద్
- సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

ఇటీవల కేంద్ర కేబినెట్ జగిత్యాల , నిజామాబాద్ జిల్లాలో నవోదయల ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆదివారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ తో కలిసి ఈ రెండు జిల్లాల్లో నవోదయల ఏర్పాటుకు ఒక్కోచోట సుమారు 20 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2 లో...

# మహిళల భద్రతకే భరోసా కేంద్రం

## రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్
## జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ప్రారబించిన డీజీపీ

**కరీంనగర్ క్రైం, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి,**

మహిళల భద్రత.కోసమే భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ అన్నారు,మండలంలోని కొత్తపల్లిలో తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరోసా క్యాంద్రాన్ని ఆదివారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతితో కలిసి తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై లైంగిక దాడులు, గృహ హింస,అత్యాచారసంఘటనలు,చిన్నారులపై జరిగే దాడులకు సంబంధించి ఒకేచోట సేవలు అందిస్తామన్నారు. భరోసా కేంద్రంలో బాధిత మహిళలకు సేవలందించేందుకు గాను ఏర్పాటు చేసిన గదులు,వాటిలో వసతులు పరిశీలించారు. 1000 గజాల స్థలంలో, 6800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో చాల అద్భుతంగా నిర్మించారన్నారు. కరీంనగర్ లోని భరోసా కేంద్రంలో సేవలు సోమవారం నుండి



మిగతా 2 లో...

## యువతకు ఉపాధి రూప కల్పనకు కృషి

(మొదటి పేజీ తరువాయి...)



పరిష్కారం అవుతాయని అన్నారు.చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం రాదని ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు నెలకొల్పి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు.ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మెదక్ జిల్లాలోని చాలా ప్రభుత్వ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ వసూలు కాక విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం దారుణమని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని కోరారు...గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లో పర్యటించానని.చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటునని ముందుంటానని అన్నారు. కేజీ టు పీజీ వరకు అన్ని రంగాలపై అవగాహన ఉన్న తనను రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.విద్యారంగం నుండి వచ్చిన తనకు ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉందని నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని వెల్లడించారు.గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో చాలావరకు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.గురుకుల,మోడల్, కేజిబివి లలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకై కృషి చేస్తానని అన్నారు.. ప్రభుత్వ గురుకులాలలో కీచన్, మెస్,కేర్ టేకర్ సిస్టం నుసఫరెట్ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలనిఅన్నారు. గత 11 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని త్వరలోనే వారికి ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. 317 జీవో ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగు...




**సిరిసిల్ల, డిసెంబరు 22(ప్రజా జ్యోతి)**

ఆర్థిక పునరావాసం కింద దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం పెట్రోల్ బంక్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాలతో రూ.2.50 కోట్ల విలువైన భూమి రాజన్న సిరిసిల్ల అధికార యంత్రాంగం కేటాయించింది. రూ.2.50కోట్ల తో ఐ.ఓ.సీ.ఎల్ యాజమాన్యం మంజూరు చేసి బంక్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేతృత్వంలో జిల్లా సంక్షేమ శాఖా ఆద్వర్యంలో విజయవంతంగా కొనసాగుతుంది.

### సిరిసిల్ల రెండో బై పాస్ రోడ్ లో....

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ నుంచి రగుడు వరకు ఉన్న రెండో బై పాస్ రోడ్ లోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో ఐ.ఓ.సీ.ఎల్ ఆద్వర్యంలో బంక్ ను నిర్మించారు. ఈ నెల 7వ తేదీన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కలిసి ప్రారంభించారు.

### 24 మందికి ఉపాధి...

జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 24 మంది దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు పెట్రోల్ బంక్ లో ఉపాధి కల్పించేందుకు అధికారులు ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు. ప్రతి రోజూ 24 గంటలు సేవలు అందిస్తున్నారు. మూడు షిఫ్ట్ లలో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారు.

### రోజుకు రూ. లక్ష సరుకు అమ్మకాలు..

రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బంక్ లో వినియోగదారులకు సేవలు అందుతున్నాయి. నాణ్యత, కొలతల్లో మంచి గుర్తింపు సాధించి ముందుకు సాగుతుంది. స్వల్ప వ్యవధిలోనే ప్రతి రోజు దాదాపు రూ. లక్ష విలువైన పెట్రోల్, డీజిల్ అమ్మకాలు చేస్తున్నారంటే ఈ బంక్ కు వినియోగదారుల నుంచి ఎలాంటి స్పందన ఉందో తెలుస్తుంది.

### తోడ్పాటు అందించాలి::కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశాము. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పిస్తున్నము. నాణ్యమైన సేవలు వినియోగదారులకు అందుతున్నాయి. అందరూ పెట్రోల్ బంక్ సేవలు వినియోగించుకుని దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్లకు తోడ్పాటు అందించాలి.

### ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

**వేముల శ్రీనివాస్, తడగొండ, బోయినపల్లి**



మండలం మా లాంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించడం గొప్ప విషయం. మాకు బంక్ నిర్వహణ పై శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

### ఆర్థికంగా భరోసా...

**ఆకుల సంధ్య, పెద్దూర్**



పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి మాకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చాలా గొప్పది. మాకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం కల్పించారు.

### మాకు మంచి అవకాశం...

**వెల్ది గణేష్, సిరిసిల్ల**




నేను డిగ్రీ పూర్తి చేశాను. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆద్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని తెలిసి ఇక్కడ దరఖాస్తూ చేసుకున్న, నాకు ఇక్కడ ఉద్యోగం ఇచ్చారు.

# మహిళల భద్రతకే భరోసా కేంద్రం

(మొదటి పేజీ తరువాయి...)

అందుబాటులోకి రానున్నాయన్నారు.లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమీషనరేట్ జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.బాధితులకు సేవలందించుటలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి స త్ఫలితాల నిస్తుంద న్నారు. లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందన్నారు.హైదరాబాద్ లో మొదట ఏర్పాటు చేశామని ఇప్పటివరకు 27 జిల్లాల్లో భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.ఈ భరోసా కేంద్రంలలో బాధిత మహిళలకు మానసిక ప్రోత్సాహంతో పాటు, పోలీస్ సేవలు, అవసరమైన వైద్య సహాయం, న్యాయ సేవ, బాధితులకు సహాయ నిధి మొదలగు ఇతర సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సిటిజెన్ ఫీడ్ బ్యాక్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం వలన ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు వీలుంటుందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రతే భరోసా యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డి ఐ జి రమా రాజేశ్వరి,ట్రైనీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి,అడిషనల్ డీసీపీ లక్ష్మి నారాయణ,ఏసీపీ మాధవి,ఇన్స్పెక్టర్ శ్రీలత,ఎస్బిఐ బ్యాంకు అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





### కమీషనరేట్ కేంద్రంలో అస్త్ర కన్వెన్షన్ ప్రారంభం

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అస్త్ర కన్వెన్షన్ సెంటర్,ది కాప్ కెఫె లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతితో కలిసి తెలంగాణ రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఆదివారం ప్రారంభించారు,కరీంనగర్ పోలీసుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యల్లో భాగంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు.1100 గజాల స్థలంలో 6500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆహ్లాదకరమైన వాతావరణం లో నిర్మిచామన్నారు.ఈ హాలును సిబ్బంది యొక్క కుటుంబ శుభకార్యాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు.అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దిన అస్త్ర ఏ సి కన్వెన్షన్ సెంటర్,ది కాప్ కెఫెలు అధికారులకు సిబ్బందికి అత్యంత తక్కువ ధరల్లో అందించేలా చర్యలు తీసుకున్నందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సిబ్బందిని డిజిపి అభినందించారు.

# నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో నవోదయాల ఏర్పాటుకు స్థలాలు కేటాయించండి

(మొదటి పేజీ తరువాయి...)

అందజేయాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈసందర్భంగా రెండు జిల్లాల్లో పలు ప్రతిపాదిత స్థలాలను ఎంపీ, సీఎంకు వివరించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టులను ఎంపీ అర్వింద్ వివరిస్తూ, మాధవ్ నగర్ ఆర్ఓబి 50-50 పద్ధతిలో మంజూరు చేయబడిందని, అడివి మామిడిపల్లి ఆర్ఓబి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైనప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను మళ్ళించిందన్నారు. కాంట్రాక్టర్లు సకాలంలో బిల్లులు అందక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, దీనివల్ల పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. ఇవేగాకుండా ఇతర ఆర్వోబీల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందని, కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు చేసి , పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ చూపాలని కోరారు. జిల్లాలో ప్రతిపాదిత జక్రాన్ పల్లి ఎయిర్పోర్ట్ పనులకు సంబంధించి ఓఎల్ఎస్ సర్వేని రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసి కేంద్రానికి నివేదించాలని కోరారు. మరో వైపు జగిత్యాల పట్టణంలో కేంద్రీయ విద్యాలయం సైతం మంజూరయ్యే దశలో ఉందని, దీనికి కూడా స్థల అన్వేషణ చేయాలని సీఎంని కోరారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఎంపీ అర్వింద్ తో కలిసి జగిత్యాల పట్టణానికి సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాల పై ముఖ్యమంత్రితో చర్చించారు. తమ విజ్ఞప్తుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఎంపీ అర్వింద్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెస్ నాయకుని తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్యే





**చొప్పదండి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు తండ్రి శంకరయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పురం రాజేశం, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తురి మహేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి, నలి గంటి మల్లీశ్వరి, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మావురపు రాములు, చిలుముల స్వప్న, మునిగాల చందు, గుర్రం రాజేందర్ రెడ్డి, కడారి శంకర్, చీకటి కుమారస్వామి, జక్కుల అనిల్ కుమార్, గాజంగి రాములు, పెద్ది రాజేందర్, నల్లాల అఖిల్, మచ్చ రమేష్, కోలాపురి శ్రీకాంత్, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, పెద్ది శ్రీనివాస్, తొడేటి డేవిడ్, సత్తు శ్రీనివాస్, ఇరుకుల్ల సంతోష్, బండారి సంపత్, రాజన్నల తిరుపతి, సంబోజి సునీల్, వెల్మ కృష్ణారెడ్డి, మారం శ్రీనివాస్ యాదవ్, కళ్యాణపు శ్రీనివాస్, దూస కైలాసపతి, సోమిడి శ్రీనివాస్, రమేష్, తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన ఆర్.కృష్ణయ్యను సన్మానించిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి)**

రాజ్యసభ ఎంపీ గా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్. కృష్ణయ్యను ఈరోజు బీసీ భవన్ లో నూతన ఎంపీ కృష్ణయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... రాజ్యసభ సభ్యులుగా కృష్ణయ్యకి అవకాశం కల్పించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత 40 సంవత్సరాలుగా కృష్ణన్న బీసీలకు చేస్తున్న సేవలను గుర్తించి రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్టు వెల్లడించారు. పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదని వివరించారు. దేశ ప్రధాని మోడీ పార్లమెంట్లో బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నారని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా నరేంద్ర మోడీతో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేయడంలో ఆర్ కృష్ణయ్య కీలక పాత్ర పోషించనున్నట్లు శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటీ స్వరూపశ్యాం, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమా మహేశ్వర బీసీ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.



# కొత్త గనులతోనే సింగరేణి కి మనుగడ

## సింగరేణికి రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

## ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్




**గోదావరిఖని, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)**

కొత్త గనులు ఏర్పాటు చేస్తేనే సింగరేణికి మనుగడ ఉంటుందని సంస్థ గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ అన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో యూనియన్ ఆర్జీ వన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలుపును తోటి కార్మిక సంఘాలు ఓర్వలేకపోతున్నాయని వాపోయారు. 10 సంవత్సరాలు గుర్తింపు సంఘం గా ఉన్న టిబిజికెఎస్ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని తాము చేసిన ఒత్తిడి వల్ల యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించిందని గుర్తు చేశారు. జీర్ణించుకోవాలని కొన్ని కార్మిక సంఘాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ తమ యూనియన్ ను బదనాం చేసేందుకు కొన్ని కుట్ర చేస్తున్నాయని మండి పడ్డారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినప్పటికి తాము దీటుగా ఎదుర్కొంటామన్నారు. అసలు సింగరేణి లో ఎన్నికలు అవసరం లేదని యాజమాన్యం తో ములాఖతై కార్మికుల కు ద్రోహం చేసిన సంఘాలు ఏఐటియుసి పై ఆరోపణలు, విమర్శలు చేసే నైతిక హక్కు లేదన్నారు. అన్ని సమస్యలు ఒకే సారి పరిష్కారం కావని, ఒక పద్ధతి ప్రకారం యాజమాన్యం తో మాట్లాడి పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని రాజకుమార్ ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయన్నారు. సింగరేణి కి రావలసిన రూ. 33 వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ కి సరపరా చేస్తున్న బొగ్గు డబ్బులతో కార్మికుల కు జీతాలు అతి కష్టం మీద ఇస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు ఇస్తేనే సంస్థ మనుగడ కొనసాగుతుందని పేర్కొన్నారు. యూనియన్ మెంబర్ షిప్ కు కార్మిక వర్గం సహకరించి ఏఐటియుసి ని బలోపేతం చేయాలని కోరారు. యూనియన్ ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్, బ్రాంచి నాయకులు రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, పెర్క మహేందర్, మిట్ట శంకర్, కే. శ్రీనివాసరావు, ఎం.డి. సోహేల్, చెప్యాల భాస్కర్, ఆకునూరి శంకరయ్య, సిపిఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్, ప్రజా సంఘాల నాయకులు సూర్య, ప్రీతం, ఎం.ఎ. గౌస్ తో పాటు ఏఐటియుసి ఆఫీస్ బేరర్స్, పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొన్నా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి,**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో మల్లికార్జున స్వామి జాతరలో పాల్గొని మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విప్ అడ్లూరి లక్ష్మణ్ గారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దర్శనం అనంతరం ఎమ్మెల్సీ బెల్లపు బంగారం తూకం వేశారు భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎమ్మెల్సి మాట్లాడుతూ ప్రజలందరు సుభిక్షంగా వుండాలని ఆ భగవంతుడిని వేడుకున్నాడు అని చెప్పారు



# నిత్యావసర సరుకులు పంపిణీ



**చొప్పదండి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చొప్పదండిలో 30 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం సీఈఓ దుర్గప్రసాద్ ఆదేశాల మేరకు ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణహరి, ప్రాజెక్టు డైరెక్టర్ జోగుపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఎం సి ఓ తుకారాం, నాగరాజు, నాగభూషణం, రాజు, కైలాసపతి, వెంకటేశం పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**చొప్పదండి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుడైన కొలిమికుంట గ్రామానికి చెందిన చీకట్ల నర్సయ్య ఇటీవల మరణించారు. కాగా మృతుని కుటుంబ సభ్యులకు సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి సొసైటీ తరఫున 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సత్తు నర్సయ్య, సత్తు తిరుపతి, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భజన బృందానికి సన్మానం



**చొప్పదండి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి హనుమాన్ భజన మండలి సభ్యులను గంటలపల్లెలో జరిగిన పడి పూజ కార్యక్రమంలో సునీత–సుధాకర్ రెడ్డి దంపతులు సన్మానించారు. పడి పూజ సందర్భంగా ఆలపించిన భజన పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. భజన బృందం సభ్యులైన చీకట్ల లచ్చయ్య, అనుమాళ్ళ సుధాకర్, శీపెల్లి రాజులను అభినందించి సన్మానించారు.

# దుబాయ్ ఎల్లాల శీనన్న సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**ప్రజా జ్యోతి: జగిత్యాల్, డిసెంబర్ 22**

సేవే మా లక్ష్యం సహాయమే మా ఆయుధం అనే నినాదం తో ముందుకు వెళ్తున్నా దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి అదే స్ఫూర్తి తో శ్రీ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి (శీనన్న) గారి పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజు అనగా ఆదివారం రోజున దుబాయ్ లోని దుబాయ్ బ్లడ్ దోనేషన్ సెంటర్ లో మెగా బ్లడ్ డోనేషన్ (రక్తదాన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సేవా సమితి సభ్యులతో పాటు వాళ్ళ మిత్రులు పాల్గొని రక్తదానం శిబిరం విజయవంతం చేయడం జరిగింది.

# నిందితులకు రిమాండ్

## వ్యక్తిని చంపి కాల్చివేసిన కేసులో సంఘటన స్థలానికి సందర్శించిన జగిత్యాల జిల్లా డీఎస్పీ డి రఘుచందర్



**ధర్మపురి (డిసెంబర్ 22) ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గత వారం ఒక వ్యక్తిని చంపి కాల్చివేసిన కేసులో దర్యాప్తు నిమిత్తం ఆదివారం రోజు అనగా ఉదయం సంఘటన స్థలానికి జగిత్యాల జిల్లా డీఎస్పీ డి రఘుచందర్ సందర్శించారు. దర్యాప్తులో భాగంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ రామ్ నర్సింహారెడ్డి, ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి ఉదయ్ కుమార్, బుగ్గారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం శ్రీధర్ రెడ్డి, ధర్మపురి పోలీస్ స్టేషన్ సిబ్బంది డీఎస్పీ వెంట ఉండి సంఘటన స్థలాన్ని సందర్శించి కేసులో భాగంగా శవ పంచనామా నిర్వహించారు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఫోరెన్సిక్అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాస్ సంఘటన స్థలంనికి చేరుకొని సంఘటన స్థలం లో శవ పరిక్ష నిర్వహించడం జరిగింది. దర్యాప్తు లో భాగం గా నిందితులైన నేరెళ్ల గోపాల్ @గోపాల్ రమేశ్ (30సంలు), కమలాపూర్ గ్రామస్తుదు, గండికోట శేఖర్(27 సంలు)నేరెళ్ళ గ్రామస్తుడు లను కోర్ట్ యందు ప్రవేశపెట్టి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపడం జరిగినది అని ఎ రాంనర్సింహ రెడ్డిసర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ధర్మపురి తెలిపారు.

## సీఎం కప్ టోర్నమెంట్ సెలెక్షన్స్



**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 22, ప్రజాజ్యోతి,** కొత్తపల్లిలోని టైల్స్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సీఎం కప్ జూనియర్ బాయ్స్,గర్ల్స్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి హాజరైన డివైఎస్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సెలక్షన్లో విన్నెర్స్ గా కరీంనగర్ బాలబాలికలు జట్లు,రన్నర్స్ గా సిరిసిల్ల,జగిత్యాల జట్లు గెలుపొందడం జరిగిందన్నారు.సెలెక్ట్ అయిన క్రీడాకారులు హనుమకొండలో ఈ నెల 27 నుండి 30 వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి హ్యాండ్బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొనడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్ రెడ్డి,అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ యాదగిరి సుజిత్ రావు,డైరెక్టర్ పోలసాని శిరీష,టోర్నమెంట్ కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్,సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి కరీంనగర్ జిల్లాల టీంలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు

## దొంగ మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్





**జగిత్యాల రూరల్, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:** జగిత్యాల జిల్లాలోని గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో జరుగుతున్న దొంగ మల్లన్న స్వామి వారి జాతర సందర్భంగా స్వామి వారిని ఆదివారం రోజున దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం దేవాలయంలో తులాభారంలో పాల్గొని నిలువెత్తు బంగారాన్ని సమర్పించి,ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**జగిత్యాల టౌన్, డిసెంబర్ 22, ప్రజా జ్యోతి**

ఎన్నికల సమయంలోదివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విఫమైందని జగిత్యాల జిల్లా దివ్యాంగుల సంఘ నాయకుడు అస్గర్ మహమ్మద్ ఖాన్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు ప్రతినెలా పెన్షన్ 6000 ఇస్తామని చేయూత పథకం కింద నాలుగు వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. పెన్షన్లు పెంచే వరకు వికలాంగులు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసి హక్కులను సాధించుకుంటామన్నారు. దివ్యాంగుల డిమాండ్ నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, స్థానిక సంస్థలలో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

## సర్వ శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలి

### పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్

**జమ్మికుంట, డిసెంబర్22, ప్రజాజ్యోతి:** రాష్ట్రంలో సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగులకు అందించాలని పి డి ఎస్ యు కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు.. ఆదివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వేలాదిమంది ఉద్యోగులు సమ్మె బాట పట్టారని యస్ యస్ ఏ లో పనిచేస్తున్న పది విభాగాలకు చెందిన ఉద్యోగులు న్యాయంగా వారికి రావలసిన సౌకర్యాల కోసం అనేక ఏండ్లుగా ఉద్యమాలు చేస్తూ నేడు సమ్మెలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు...ఈ సమస్యను పరిష్కరించవలసిన ప్రభుత్వం స్పందించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు..ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగుల ధర్నా టెంట్లు దగ్గరికి వచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆనాటి పీసీసీ అధ్యక్షులు హోదాలో రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు వివిధ వేదికల్లో బట్టి విక్రమార్క సహా అనేకమంది కాంగ్రెస్ పెద్దలు సైతం ఉద్యోగులకు హామీ ఇచ్చారు..కనీస వేతనం, ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగులకు సాధారణంగా ఉన్న సేవలను వీరు ఉపయోగించుకునే పరిస్థితి లేదని సాధారణ సెలవులు, ప్రసూతి సెలవులు కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ఇక పిఎఫ్, ఈఎస్ఐ లాంటి లేనే లేవు, హెల్త్ కార్డులు,




ప్రమాద బీమా, న్యాయబద్ధంగా రావలసిన రక్షణ పథకాలకు కూడా రావడం లేదని అన్నారు. పదేళ్లుగా ఈ సంస్థల అభివృద్ధిని కోసం పేద పిల్లల అభివృద్ధి కోసం పని చేస్తున్న ఉద్యోగులు, వర్కర్స్ రెగ్యులరైజ్ చేసే ఉద్దేశమే ప్రభుత్వాలకి లేదు అనిపిస్తుంది. మణిపూర్, పంజాబ్, త్రిపుర, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశారు. మన పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ లో బేసిక్ పే చెల్లిస్తున్నారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో కనీస వేతనం కూడా దక్కడం లేదు వీరి సమస్యలు పరిష్కారం కావాలంటే సర్వ శిక్ష అభియాన్ ని విద్యా శాఖలో విలీనం చేయాలని అందరిని రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం, బేసిక్ పే నిర్ణయించాలని, ఈఎస్ఐ పిఎఫ్ వైద్య తదితర సౌకర్యం కోస డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ చరణ్, నార్ల ఆకాష్, నార్ల శ్రీజస్, సన్నీ,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు





**జగిత్యాల టౌన్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈనెల 15న జ్యోతి మాథెమాటిక్స్ ఒలంపియాడ్ (JMO) 2024 నిర్వహించారు. 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు నిర్వహించిన ఈ పరీక్షకు జిల్లాలోని వివిధ ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 2000 పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్షల ఫలితాలను విడుదల చేసి అందులో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపిన మొదటి 3 గురు విద్యార్థులకు నగదు బహుమతులు మరియు తర్వాత స్థానం లో ఉన్న 5 గురు విద్యార్థులకి ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమములో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత, రజిత ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలం



**జగిత్యాల క్రైం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** ఎన్నికల సమయంలోదివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం విఫమైందని జగిత్యాల జిల్లా దివ్యాంగుల సంఘ నాయకుడు అస్గర్ మహమ్మద్ ఖాన్ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు ప్రతినెలా పెన్షన్ 6000 ఇస్తామని చేయూత పథకం కింద నాలుగు వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. పెన్షన్లు పెంచే వరకు వికలాంగులు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేసి హక్కులను సాధించుకుంటామన్నారు.దివ్యాంగుల డిమాండ్ నెరవేర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, స్థానిక సంస్థలలో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.

# అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే





**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 16వ వార్డు సి ఎస్ ఐ చర్చ్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనీ కేక్ కట్ చేసి,క్రైస్తవ సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది..ప్రభుత్వం ఏర్పడ్డ ఒక్క ఏడాదిలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.అందరితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందదాయకం.. యేసు ప్రభువు ఆలోచనలు బోధనలు వారి జీవితం సేవా ప్రేమ దయ త్యాగం అనేది నేటి ప్రపంచం ఆచరించాల్సిన అవసరం ఉందనీ అన్నారు.ప్రతి ఒక్కరూ వారి మతాన్ని ప్రేమిస్తూ ఇతర మతాలను గౌరవించాలి...ఇతర మతాలను ద్వేషించకుండా కలిసి ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం..సి ఎస్ ఐ చర్చ అభివృద్ధి కి తన వంతుగా కృషి చేశామని గుర్తు చేశారు...సి ఎస్ ఐ చర్చ్ తో నాకు 50 ఏండ్ల అనుబంధం ఉందని గుర్తు చేశారు.రాజకీయాలు ఎన్నికల వరకు పరిమితం అభివృద్ధి నిరంతరం ప్రక్రియ.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,స్థానిక కౌన్సిలర్ కూతురు రాజేష్,జిల్లా డి ఎస్ సి డి ఓ రాజ్ కుమార్, డిఎండబ్ల్యూఓ చత్రు,ఎమ్మార్వో రామ్మోహన్ ,సీనియర్ నాయకులు బాలే శంకర్,డిష్ జగన్, కౌన్సిలర్ పంబాల రాం కుమా ర్,నాయకులు పొతునూక మహేష్,సుమన్ రావు,గంగారాం, రంగు రమేష్, విగ్నేశ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సాయి కుమార్,పాస్టర్ అసోసియేషన్ సెల్విన్,జీవరత్నం,క్రైస్తవ సోదర సోదరిమణులు,నాయకులు పాల్గొన్నారు.

## కిసాన్ సేవా రత్న జాతీయ అవార్డు స్వీకరించిన పశువైద్యాధికారి డాక్టర్ మనిషా

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

కిసాన్ సేవ రత్న జాతీయ అవార్డు ను మెట్పల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ స్వీకరించారు.యాదగిరిగుట్టలో ఆదివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ –గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ నిర్వహించిన జాతీయ సదస్సులో వ్యవసాయ అనుబంధ రంగం అయిన పశువైద్యం లో పశుసంపదకు అందించిన సేవలకు " ★కిసాన్ సేవ రత్న జాతీయ అవార్డు★ ను పశువైద్యాధికారి కొమ్మెర మనిషా పటేల్ స్వీకరించారు. ఈ అవార్డు స్వీకరించినందుకుగాను పశువైద్య అధికారులు సిబ్బంది మిత్రులు మనిషా పటేల్ ను అభినందించారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం ఆస్తి నష్టం

**జగిత్యాల రూరల్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

జగిత్యాల మండలం రూరల్ గ్రామం పొలాస లో ఆదివారం రోజున ఓ విషాద సంఘటన చోటుచేసుకుంది ఉదయం విద్యుత్ సర్క్యూట్ కారణంగా ఇంటికి మంటలు అంటుకుని ఆ ఇల్లు పూర్తిగా కాలిపోయింది అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు సుమారుగా పది లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లినట్టు సమాచారం వివరాల్లోకి వెళ్తే ఎండెల్లి గంగారాం ఆదివారం రోజున ఉదయాన్నే మల్లన్న పేటలోని మల్లికార్జున స్వామి దర్శించుకునేందుకు కుటుంబ సభ్యులతో సహా దర్శనానికి వెళ్లారు వారు వెళ్లిన కొద్దిసేపటికి ఆ వ్యక్తి ఇంటిలో విద్యుత్ సర్క్యూట్ కారణంగా ఇంటికి మంటలు అంటుకున్నాయి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోనికి తీసుకు వచ్చినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది ఈ సంఘటనతో విద్యుత్ సమస్యలు ప్రాంతంలోని విద్యుత్ సరఫరా వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా కనబడుతున్నాయి ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభావిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు





# విద్యార్థుల నైపుణ్యాలను వెలికతీసేందుకు అబాకస్

### జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్





**జగిత్యాల టౌన్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

విద్యార్థుల నైపుణ్యాలను వెలికతీసేందుకు అబాకస్ ఎంతో దోహదపడుతుందని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జిల్లా కేంద్రంలో ఆదివారం అబాకస్ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించగా మున్సిపల్ చైర్ పర్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పై సాధన చేస్తే భవిష్యత్తుకు బంగారు బాట వేసినట్లేనని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.చాలామంది విద్యార్థులు గణితశాస్త్రంలో మంచి మార్కులు సాధించడానికి అబాకస్, వేదగణితం, స్పీడ్ మాథ్స్ లాంటి ప్రత్యేక శిక్షణ అవసరం అన్నారు.విద్యార్థులు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలంటే నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యం తో ముందుకు సాగినప్పుడే అనుకున్న విజయాలు సాధిస్తారని అబాకస్ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమనిన్నారు.ఈ కార్యక్రమంలో ఎడ్లగట్ట గంగాధర్ మరియు పిల్లలు,మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభా కార్యక్రమం లలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే



**ధర్మపురి (డిసెంబర్ 22,24) ప్రజా జ్యోతి:**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవెంకటేశ్వర పెయింట్ షాప్ ను ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసినారు.అనంరం గొల్లపల్లి మండలం గోవిందుపల్లె గ్రామంలోని వెంకటేశ్వర గార్డెన్ లో శ్రీలేఖ, రాజుయాదవ్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతులకు చేరువకానున్న రెవెన్యూ సేవలు

**జగిత్యాల క్రైం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

భూపరిపాలనలో సువర్ణాధ్యయంగా అసెంబ్లీలో భూ భారతి కొత్త ఆర్వోఆర్ చట్టం –2024 బిల్లు పాస్ కావడం పట్ల తెలంగాణ అల్ సీనియర్ సిటీజీన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన సీనియర్ సిటీజేన్స్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు,ప్రజలకు మెరుగైన ,నాణ్యమైన రెవెన్యూ సేవలను అందించేందుకు నూతన ఆర్వో ఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు.చట్టాన్ని తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,చట్ట రూపకల్పనలో సీసీఎల్ ఏ నవీన్ మిట్టల్,భూ చట్టాల నిపుణులు సునీల్ కుమార్ లు ఎంతో కృషి చేశారన్నారు. చరిత్రలో నిలిచి పోయేలా నూతన ఆర్వో ఆర్ చట్టం ఉందని,రైతుల కోణం నుంచి,ప్రజల,రెవెన్యూ ఉద్యోగుల సంఘ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు తయారు చేసిన చట్టం భూ భారతి ప్రతి స్థాయిలో రెవెన్యూ అధికారులు రైతులకు,ప్రజలకు సేవలను వేగంగా అందించే అవకాశం ఉంటుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండు,తెలంగాణ రాష్ట్రంలో ఒకటి ఆర్వోఆర్ చట్టాలు వచ్చాయని,ఈ మూడింటి కంటే ఇప్పుడొచ్చిన భూ భారతి చట్టం తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తమ అసోసియేషన్ తరపున ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్,విఠల్,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ పాదుక పల్లకి రథయాత్రకు ఘన స్వాగతం



**జగిత్యాల, టౌన్ డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**

అయోధ్య రాములోరికి సమర్పించే స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర ఆదివారం జగిత్యాలకు చేరగా స్థానిక విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు,హిందూ బంధువులు ఘన స్వాగతం పలికారు. కొండగట్టు గిరి ప్రదక్షణ సృష్టికర్త శ్రీశ్రీ అత్మరాం మహారాజ్ స్వామి మార్గదర్శనంలో రామరాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నంగి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భాగ్యనగరం నుండి స్వర్ణ పాదుకలను పాదయాత్రగా తీసుకెళ్లి అయోధ్యలోని రామునికి సమర్పించనున్నారు. ఇందులో భాగంగా జగిత్యాలకు చేరుకున్న స్వర్ణపాదుకలకు కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం మంగళహారతులతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించి పాత బస్టాండ్ వద్ద వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, కోదండ రామాలయం కమిటీ సభ్యులు,మాతలు వివిధ క్షేత్ర కార్యకర్తలు హిందూ బందువులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిజాంబాద్ ఎంపీ అరవింద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాల పై చర్చ

చింతకుంట, లింగం చెరువు వంటి చెరువుల్లోకి మురుగునీరు చేరడంతో నీటి వనరులు కలుషితమవుతున్నాయి.జగిత్యాల పట్టణ పారిశుధ్యం దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అవసరమని, మురుగునీటి శుద్ధి ప్లాంట్ అవసరమని కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు.

జగిత్యాల పట్టణాన్ని అమృత్-2 ప్లాన్ క్రింద ప్రతిపాదించి, భూగర్భ డ్రైనేజీకి ఏర్పాటు చేయవలసిందిగా మరియు జగిత్యాల పట్టణంలో స్వచ్ఛ భారత్ అభియాన్ క్రింద ఎస్ టి పి మంజూరు కొరకు ప్రతిపాదించవలసిందిగా కోరారు.

జగిత్యాలకు నవోదయ మరియు కేంద్రీయ విద్యాలయం మంజూరు విషయం గురించి

జగిత్యాల నియోజకవర్గ పరిధిలో బీర్ పూర్ మండలం లో ఏకలవ్య పాఠశాల ఏర్పాటుకు,బీర్ పూర్ మండలం లో కేజీబివి పాఠశాలకు స్థలం,నిధుల కేటాయింపు ప్రతిపాదనలు పంపాలని కోరడం జరిగింది.

జగిత్యాల రూరల్ మండలానికి కేజీబీవీ పాఠశాల మంజూరు కు ప్రతిపాదనలు పంపాలని కోరారు.

జగిత్యాల నియోజకవర్గం లో క్రిషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని

జగిత్యాల నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయగా చల్ గల్ వాలంతరి క్షేత్రం లో ఏర్పాటు చేయాలని కోరారు.

అల్లి పూర్ ను మండలం గా గతంలో ప్రతిపాధించడం జరిగింది మండలం గా ఏర్పాటు చేయాలని

నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీ నీ జగిత్యాల మున్సిపల్ లో విలీనం చేయాలని కోరారు.

జగిత్యాల అర్బన్ ,రూరల్ మండలంను పునర్విభజన చేయాలని కోరారు.

ఇటీవల డిల్లి లో కేంద్ర గృహ నిర్మాణ ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్ గాఎల్ని కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ది కి నిదులు మంజూరు చేయాలని కోరగా రాష్ట్రం నుండి ప్రతి పాధనలు పంపాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని,ఎంపి ధర్మపురి అరవింద్ కి సూచించిన కేంద్ర మంత్రి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని వారి నివాసం లో కలిసి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం గురించి చర్చించారు.

---

# రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ ద్వారానే జీవో 317 సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎస్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:**




స్థానికత కోల్పోయి జీవో 317 ద్వారా ఇబ్బంది పడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 సవరణ ద్వారా శాశ్వత పరిష్కారం చూపెట్టవచ్చునని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి .జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

ఆదివారం విద్యానగర్లోని స్థానిక ఎస్టియు భవన్లో స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ అడవాల జ్యోతి లక్ష్మణ్ తో కలిసి ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన సమావేశంలో టి జీవన్ రెడ్డి మాట్లాడుతూ జీవో 317 ద్వారా ఎందరో ఉద్యోగ ఉపాధ్యాయులు స్థానికత కోల్పోయి ఇతర జిల్లాలో శాశ్వతంగా పనిచేస్తామేమో అనే ఆందోళనతో గత మూడు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న తరుణంలో కేవలం స్పోజ్ వాళ్లకు మాత్రమే పరిష్కారం చూపి మిగతా వాళ్లకు పరిష్కారం చూపకపోవడంతో తలెత్తుతున్న ఇబ్బందుల దృష్ట్యా కేవలం రాష్ట్రపతి ఉత్తర్వుల సవరణ ద్వారా జోనల్ విధానాన్ని మార్చి పాత పది ఉమ్మడి జిల్లాలనే జోనల్ లుగా మార్చడం ద్వారా శాశ్వత పరిష్కారం చూపెట్టవచ్చునని టీ. జీవన్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. 317 జీవో అమలు ద్వారా పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య తలెత్తే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టును పాత ఉమ్మడి జిల్లా జోనల్ పోస్టుగా మార్చడం ద్వారా వేలాది మంది ఎస్ జి టి ఉపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు లాభం చేకూరుతుందన్నారు. సిపిఎస్ విధానం అమలులోకి వచ్చే కంటే ముందే నోటిఫికేషన్ విడుదలైనందున న్యాయంగా 2003 డిఎస్సి ఉపాధ్యాయులను పాత పెన్షన్ విధానంలోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వానికి సైతం ఆర్థిక అభివృద్ధి చేకూరుతుందని వారు వివరించారు. అప్గ్రేడ్ కంటే ముందు వివిధ కారణాల చేత ఖాళీగా ఉన్న 900 స్కూల్ అసిస్టెంట్ తెలుగు , హిందీ పోస్టులను ఎస్జిటి మరియు భాషా పండితుల ఉమ్మడి సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేసే విధంగా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా విద్యాసంబంధ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్నారని పిలిచి మాట్లాడే సాంప్రదాయంతో చాలా సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. మధ్యాహ్న భోజన పర్యవేక్షణ బాధ్యతల నుంచి ఉపాధ్యాయుని మినహాయించాలని, గురుకుల, మైనారిటీ, కేజీబీవీ తదితర సాంఘిక సంక్షేమ హాస్టల్లో డైట్ చార్జీలు మెనూ ఉన్నట్టే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం నాణ్యమైన భోజనం అందేలా డైట్ చార్జీలు పెంచాలని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎస్టియు కోరిన మీదట ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి స్పందిస్తూ శాసనమండలిలో ప్రభుత్వ విద్య అందుతున్న ప్రతి విద్యార్థికి గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలు అనే తారతమ్యం లేకుండా ఒకే మెనూ డైట్ చార్జీలు అందేలా ప్రభుత్వానికి సూచిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి మాట్లాడుతూ పట్టణ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని తన పరిధిలో అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తున్నానని వివరించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు మెరుగుపరుస్తున్నందుకు స్టేట్ టీచర్ యూనియన్ జిల్లా శాఖ పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్ , రాష్ట్ర కార్యదర్శులు సిర్ణంచ రవీందర్, పాలెపు శివ రామకృష్ణ, జిల్లా , మండల నాయకులు పాల్గొన్నారు

